సుల్తానాబాద్ : ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలతారెడ్డి

పెద్దపల్లి టౌన్ : ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి

జూలపల్లి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాసరి ప్రశాంత్ రెడ్డి

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- కొనసాగుతున్న చేరికల పర్వం..
- గ్రామాల్లో జోరుగా ప్రచారం

పెద్దపల్లి : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్1: రాబోయే ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్సేనని, సీఎంగా కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతున్నది. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరుతున్నారు. నియోజక వర్గంలోని 6 మండలాల్లోని గ్రామాల నుంచి పలు పార్టీల నాయకులు, కార్యకర్తల గులాబీ పార్టీలో చేరేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మైనారిటీ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆరిఫ్, ఇమ్రాన్, సల్మాన్, వసీం, సఫీ ఉద్దీన్, అలీం, ఎస్‌కే ఇమ్రాన్, బబ్లూతో పలువురు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక, శ్రీనివాస్, వైస్ చైర్మన్ అన్నెడి మహిపాల్ రెడ్డి, బీసీ విభాగం మండలాధ్యక్షుడు గరిగంటి కుమార్ బాబు, సర్పంచ్ గడ్డం వసంత, మోహన్ రెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ కాసర్ల అనంతరెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల వెంకటేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పురం రమణ తదితరులున్నారు.

జోరుగా ప్రచారం...

పట్టణంలోని 24, 25వ వార్డుల్లో స్థానిక నాయకులు ఎమ్మెల్యే దాసరి తరపున ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుక్క కనకరాజు, గుంటూరు లక్ష్మణ్, కుక్క సతీశ్, తెల్క భానేశ్, కుక్క రాయమల్లు, రాజ కుమార్, కుక్క జ్యోతి, కుక్క రాజేశ్వరి, కుక్క సునీత, కుక్క లీల, బొంకూరి మధు, గాలిపెల్లి పద్మ, కవిత తాండ్ర సంధ్య పాల్గొన్నారు.

దాసరిని గెలిపించండి...

పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 1: పెద్దపల్లి పట్టణాభివృద్ధికి కృషిచేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కారు గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి ముస్లిం మహిళలను కోరారు. 10వ వార్డులో ఎన్నికల ప్రచారంలో కౌన్సిలర్ గాదె మాధవితో కలిసి పాల్గొన్నారు. ఇక్కడ వెంకట మురళీకృష్ణారెడ్డి, మహిళలు ఉన్నారు.

జూలపల్లిలో..

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ

పెద్దపల్లి రూరల్, నవంబర్ 1: మండలంలోని పలు గ్రామాల్లో నిత్యం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రాలను పంచారు. రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కులక్ష్మణ్ ఆధ్వర్యంలో నాయకులు అంతగిరి కొమురయ్య, ఒడ్నాల శంకర్, డొంకెన రమేశ్, ఎనుగుల మల్లయ్య, ఎనుగుల సదయ్య, అప్పన్నపేటలో సర్పంచ్ చీకటి స్వరూప పోచాలు ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ బొండ్లశ్రీనివాస్, మొల్మూరి విజయారావు, నీలి శ్రీనివాస్, రాపెల్లి శ్రీనివాస్, రామ్‌లక్ష్మణ్, రాగినేడులో నాగపురి అంజలి, యాదగిరి వెంకటేశ్, నేరేళ్ల లక్ష్మణ్, మల్లెత్తుల సంతోష్, ఎలగందుల శ్రీనివాస్, రంగాపూర్‌లో డీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్, కలవేన రవీందర్, సీపురుశెట్టి వెంకన్న బాబు, ప్రచారం చేశారు. హర్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జూలపల్లి, నవంబర్ 1: కాచాపూర్, పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. కాచాపూర్‌లో ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేసి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ బంటు ఎల్లయ్య, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, మాజీ సర్పంచులు అడప లక్ష్మణ్, బట్టు సంజీవ్, పెద్దపల్లి సత్యసాగర్, నాయకులు గండు మల్లారెడ్డి, కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, కాసర్ల రాజ్‌కుమార్, పాలకుర్తి అంజయ్య, నారగోని శంకరయ్య, కంది మల్లారెడ్డి, తొగరు శ్రీనివాస్, పూరెల్లి గంగయ్య, ఉయ్యాల వెంకటేశ్, కొండపెల్లి కృష్ణమూర్తి, సంకెండ్ల లక్ష్మణ్, గండు భగవంతరావు, గడ్డమీద శ్రీనివాస్, కల్లెపెల్లి అంజయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 1: మండంలోని వెన్నంపల్లి, మడిపల్లి కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జెట్టి దేవేందర్, బీఆర్ఎస్‌వై అధ్యక్షుడు హరీశ్ గౌడ్, నాయకులు కరబూజ శ్రీనివాస్, ఎంబాటి తిరుపతి, వంశీ పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి

సుల్తానాబాద్, నవంబర్ 1: అభివృద్ధిలో ముందంజలో ఉన్నామని, రాబోయే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సతీమణి దాసరి పుష్పలతారెడ్డి ప్రజలను కోరారు. మున్సిపల్ పరిధిలోని 15 వార్డు పూసాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సి పల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్, మాజీ జడ్పీటీసీ ఐల రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, కౌన్సిలర్లు పసెడ్ల మమతా సంపత్, పారుపెల్లి జ్ఞానేశ్వరి, అనుమాల అరుణ బాపు రావు, గుర్రాల శ్రీనివాస్, రెవెల్లి తిరుపతి, కూకట్ల గోపి, తిప్పారపు దయాకర్, సూరశ్యాం, పల్ల సురేష్, నితారెడ్డి, పొన్నమనేని స్వరూప, కనవేని సతీశ్, వెయికండ్ల నరేందర్, గెల్లు ముత్యా లు, రఫీక్, వాహిద్, ఎల్‌రావు తదితరులున్నారు.

గట్టెపల్లిలో..

సుల్తానాబాద్‌రూరల్ ,నవంబర్ 1: ఎన్నికల ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి మండలంలోని గట్టెపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. నాయకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలిపాక అరుణజ్యోతి-పెద్దన్న, ఎంపీటీసీ శ్రీలం శంకర్, ఉపసర్పంచ్ నిర్మల-రాజారాం, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్, యూత్ మండలాధ్యక్షుడు గుడుగుల సతీశ్, నాయకులు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, సూర్యశాం, గుర్రం శ్రీనివాస్, రమణ, లక్ష్మణ్, కొమురయ్య, రాజమౌళి, తాజొద్దీన్, హరికృష్ణ, గ్రామస్తులు, మహిళలు. ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్ : మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి రూరల్ : అప్పన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు

సుల్తానాబాద్ రూరల్ : మ్యానిఫెస్టో కరపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ప్రశాంత్ రెడ్డి

యోగాతో వ్యక్తిత్వ వికాసం

ఓదెల, నవంబర్ 1: అంతర్ముఖ యోగా వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని విజయవాడకు చెందిన సత్యసాయి ధ్యానమండలి యోగా గురువు భిక్షపతి అన్నారు. బుధవారం ఓదెల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఉచిత అంతర్ముఖ యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండడంతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం పెంపునకు యోగా చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణకు ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాలోని పలు గ్రామాల ప్రజలు హాజరైనారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మేర్గు భీష్మాచారి, క్యాతం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న యోగా గురువు

కొనుగోలు కేంద్రం ప్రారంభం

సుల్తానాబాద్, నవంబర్ 1 : సుల్తానాబాద్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, జిల్లాలో 31 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, దళారులు, ఇతరులకు తక్కువ ధరకు తమ పంటను అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలన్నారు. కనీస మద్దతు ధర పొందాలన్నారు. సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా సహకార అధికారి శ్రీమాల, కోపరేటివ్ శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్, సుల్తానాబాద్ మార్కెట్ కార్యదర్శి హమీద్ అలీ, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.